మరో
ప్రజా సంకల్పం
శనివారం, 10 అక్టోబరు 2026
Evening News Bulletin
పేజీలు : 5

ప్రతి రోజూ సాయంత్రం మరో ప్రజాసంకల్పం ఈ-పేపర్‌లో వచ్చే సమాచారం కోసం
ఈ QR కోడ్‌ను స్కాన్ చేసి వాట్సాప్ ఛానల్‌లో జాయిన్ అవ్వండి.

ఎమ్మెల్యేల అరాచకాలకు అడ్డే‌ది?

సెటిల్మెంట్లు.. బెదిరింపులు.. భూదందాలు.. టోల్‌గేట్ల వద్ద వీరంగాలు!

అధికారం అండతో రెచ్చిపోతున్న కూటమి ఎమ్మెల్యేలు

రాష్ట్రంలో ఎక్కడ చూసినా మట్టి తవ్వకాల సెటిల్మెంట్లు.. బెదిరింపులు.. టోల్‌గేట్ల వద్ద దౌర్జన్యాలు.. భూముల వివాదాల్లో దందాలు.. భూకబ్జాలు.. ఇవీ కూటమి ఎమ్మెల్యేలు చేస్తున్న అరాచకాలు. అధికారం చేతిలో ఉందని కూటమి ఎమ్మెల్యేలు రెచ్చిపోతున్నారు. రోజురోజుకూ ప్రజాప్రతినిధుల ఆగడాలు పెరిగిపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. రెడ్ బుక్ రాజ్యంలో ఎమ్మెల్యేలే ఇలా బరితెగించి దమనకాండ చేస్తుండడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా జనసేన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మట్టితవ్వకాల సెటిల్మెంట్లు చేస్తున్న వీడియో నెట్టింట వైరల్ గా మారింది. అలాగే ఏటీఎస్ ల నిర్వాహకులను మంత్రి రాంప్రసాద్ రెడ్డి అనుచరులు బెదిరించారు. మరోవైపు టోల్ చార్జీలు చెల్లించకుండా చింతమనేని అనుచరులు రెచ్చిపోయారు. ఇంకోవైపు రూ.100 కోట్ల భూమి కబ్జాలో మంత్రి అనగాని, ఎమ్మెల్యే పులివర్తినాని పాత్రలపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎమ్మెల్యే దగ్గుపాటిపై మహిళ ఫిర్యాదు చేసింది. ఇలా రోజుకో ఎమ్మెల్యే అరాచకాలు బయటపడుతున్నాయి. ఆరోపణలపై నిష్పాక్షిక విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సిన చంద్రబాబు ప్రభుత్వం.. అసలు ఆ అంశాన్ని పట్టించుకోవడం లేదు. సీఎం చంద్రబాబు వీటిపై సీరియస్ అయినట్లు నటించడం తప్ప కఠిన చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



- సెటిల్మెంట్లు, దందాలు, దాడులకు పురిగొల్పుతూ విధ్వంసం
- తాజాగా జనసేన ఎమ్మెల్యే బాలరాజు మట్టితవ్వకాల సెటిల్మెంట్
- సోషల్ మీడియాలో వైరల్ గా మారిన వీడియోలు
- ఏటీఎస్ ల నిర్వాహకులకు మంత్రి రాంప్రసాద్ రెడ్డి అనుచరుల బెదిరింపులు
- స్థల వివాదంలో ఎమ్మెల్యే దగ్గుపాటి బెదిరిస్తున్నారని మహిళ ఫిర్యాదు
- రూ.100 కోట్ల భూ కబ్జాలో మంత్రి అనగాని, ఎమ్మెల్యే పులివర్తి నాని పాత్రపై ఆరోపణలు
- టోల్ చార్జీ కట్టకుండా సిబ్బందిపై చింతమనేని అనుచరుల గూండాగిరీ
- కూటమి ప్రభుత్వం వచ్చిననాటి నుంచి కొనసాగుతున్న దౌర్జన్యాల పరంపర
- శృతిమించిన ఆగడాలతో ప్రజలు, సామాన్యుల బెంబేలు
- చంద్రబాబు పాలనలో ప్రజాప్రతినిధుల దందాపై తీవ్ర విమర్శలు - మిగతా 2,3 పేజీల్లో..

లీగల్ సెల్ రక్షణ కవచంలా నిలవాలి

- స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులకు అండ
- జిల్లా, నియోజకవర్గ స్థాయిలో టాస్క్‌ఫోర్స్‌లు, వార్‌రూమ్‌లు ఏర్పాటు చేయాలి
- నామినేషన్ నుంచి కౌంటింగ్ వరకు ప్రతి దశలో సపోర్ట్ అందాలి
- వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి



తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన పార్టీ లీగల్ సెల్ సమావేశంలో మాట్లాడుతున్న సజ్జల రామకృష్ణారెడ్డి, హాజరైన లీగల్ సెల్ ప్రతినిధులు

ఎమ్మెల్యేల అరాచకాలకు అడ్డేదీ?

చిర్రి బాలరాజు సెటిల్మెంట్లు.. వీడియో వైరల్

మట్టి తవ్వకాల వివాదంలో జనసేన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సెటిల్మెంట్ల వీడియో వైరల్ అయ్యింది. ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గంలో మట్టి అమ్మకాల సొమ్ము పంపకాల్లో పంచాయితీ చేశారు. కొయ్యలగూడెం జనసేన నేత దుగ్గిన శ్రీను వర్గానికి, తన సన్నిహితురాలికి మధ్య జరిగిన రూ. 21 లక్షల మట్టి వివాదాన్ని ఎమ్మెల్యే బాలరాజు సెటిల్‌మెంట్ చేస్తున్న వీడియో వైరల్ గా మారింది. వాహనాల కిరాయిలు పోను మిగిలిన రూ. 13 లక్షల చెల్లింపులపై ఆయన మాట్లాడి సెటిల్ చేయడం కలకలం రేపింది. ప్రజాప్రతినిధిగా వివాదాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లాల్సింది పోయి సెటిల్మెంట్ వ్యవహారంలో జోక్యం చేసుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంపై జనసేన నాయకత్వం విచారణకు కమిటీని నియమించినట్లు నటిస్తోందని నెటిజన్లు విమర్శలు చేస్తున్నారు.





చింతమనేని.. టోల్ కట్టమంటే వీరంగం..

ఏలూరు జిల్లా పెదపాడు మండలం వేదవ్యాసపురం వద్ద జాతీయ రహదారిపై ఉన్న టోల్‌ప్లాజా వద్ద టీడీపీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అనుచరుల వ్యవహారం తీవ్ర వివాదానికి దారితీసింది. టోల్ రుసుము చెల్లించకుండా వాహనాలను అనుమతించాలని కోరడంతో అనుచరులు రెచ్చిపోయారు. టోల్‌గేట్ వద్ద అంబులెన్సులు సహా వాహనాలు నిలిచిపోయి ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. టోల్‌గేట్ సిబ్బందితో వాగ్వాదం, వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగించారు. చింతమనేని మాత్రం తమ వాహనాలను అనవసరంగా నిలిపివేశారని, సిబ్బంది వ్యవహారశైలే వివాదానికి కారణమని ఎదురుదాడికి దిగారు.

మంత్రి అనుచరుల బెదిరింపులపై ఫిర్యాదు

రవాణా రంగంలో పనిచేస్తున్న ఏటీఎస్ నిర్వాహకులకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అనుచరుల నుంచి బెదిరింపులు వచ్చాయన్న ఆరోపణలు వివాదానికి దారి తీశాయి. ఏటీఎస్ నిర్వాహకులపై ఒత్తిడి తెచ్చేందుకు ప్రయత్నించారని ఫిర్యాదులు అందాయి. వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుకునే వారిపై రాజకీయ పలుకుబడితో ఒత్తిడి తెచ్చి దందాకు దిగుతున్నారన్న ఆరోపణలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ వ్యవహారంలో ఎవరు బెదిరించారు? ఎవరి సూచనల మేరకు వ్యవహరించారు? మంత్రికి ఈ ఘటనతో ఉన్న లింకులపై చర్చనీయాంశమైంది. రాజకీయ నాయకుల అనుచరుల పేరుతో బెదిరింపులు వస్తే సామాన్య వ్యాపారులకు రక్షణ ఎవరు కల్పిస్తారన్న ప్రశ్న తలెత్తుతోంది.

కమీషన్ ఇవ్వకపోతే.. సెంటర్లు వదిలి వెళ్లిపోండి!

- వాటిని మా వాళ్లకు ఇచ్చి నడిపించుకుంటాం
- ఏటీఎస్‌ల నిర్వాహకులకు ఓ అమాత్యుని అనుచరుడి బెదిరింపులు
- రూ.40 కోట్ల బకాయిల విడుదలకు పర్సంటేజీల కోసం పట్టు

అనగా, అమరావతి: ప్రసాసాధ్ పిలిచి బతిమలాడారా? మేం గన్నేరుపప్పు వాళ్లా వచ్చాళ్లిపోవడానికి. బయటకు అంటే సెంటర్లను వదిలేసి వెళ్లిపోండి.' మాకు తెలిసిన వాళ్లకు ఇచ్చి, నమీంయమయినంగా.. చెప్పినంత మొత్తాన్ని దూరా లోపు అందజేయాల్సిందే.. ఐ ఓ అమాత్యుని అనుచరుడు ఆల్‌మేటీ బిల్డింగ్ సైప్లన్ (ఏటీఎస్) నిర్వాహకులకు జారీ చేసిన హుకుం. రాహనాలకు పీల్ టెస్ పరీక్షలు నిర్వహించే ఏటీఎస్‌లకు రూ.40 కోట్ల వరకు బకాయిలు రావాల్సి ఉంది. వాహనదారులు వెళ్లినప్పుడు.. తొలి రెండేళ్లు ఏటీఎస్‌ల నిర్వాహకులే వద్దు తుంది. దీనికి సంబంధించిన చిచిధానాల జారయ్యే లోపే ఆ పీజులన్నీ ఈ పైకి చే వరకు ప్రభుత్వ ఖజానాకు జమఅయ్యాయి. ఈ మొత్తం రూ.40 కోట్ల మేర ఉంది. ఆ బకాయి విడుదల చేయించి ఏటీఎస్‌ల నిర్వాహకులకు ఇవ్వాలని ఆదేశించాలన్నది. ఈ నేపథ్యంలోనే అమాత్యుని అనుచరుడు హుకుం జారీ చేశాడు.

6 రోజుల వాహన స్తంభన

సాంకేతిక లంకాల్లో జనమయం ఉందంటూ ఓ వర్గ కొంతకాలం కిందట అమాత్యుని వద్దకు చేరి, జరాంటి వ్యవహారాలు చక్కబెడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అతడే ఏటీఎస్‌ల నిర్వాహకులతో రెండు రోజుల కిందట తుది చర్చలు జరిపినట్లు తెలిసింది. బకాయిల చెల్లింపు నిర్వాహకులకు ఇవ్వని పక్షంలో 6 తారీఖు నుంచి వాహనాలు నమోదుకాలం. ఆ చర్చల సమయంలోనే.. అతడు ఏటీఎస్‌ల నిర్వాహకులతో గట్టిగా మాట్లాడాడు. మీకు ఇష్టం లేకపోతే సెంటర్లు వదిలేయాలని, తాము చెప్పిన వారికి ఇవ్వాలని తేల్చిచెప్పినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా 10 శాతం కమీషన్ ఇవ్వాలని ఏటీఎస్‌ల నిర్వాహకులతో అమాత్యుని అనుచరుడు డిమాండ్ చేసినట్లు తెలిసింది. బకాయిల చెల్లింపు నిర్వాహకులకు ఇవ్వని పక్షంలో 6 తారీఖు నుంచి వాహనాలు నమోదుకాలం. ఆ చర్చల సమయంలోనే.. అతడు ఏటీఎస్‌ల నిర్వాహకులతో గట్టిగా మాట్లాడాడు. మీకు ఇష్టం లేకపోతే సెంటర్లు వదిలేయాలని, తాము చెప్పిన వారికి ఇవ్వాలని తేల్చిచెప్ప

ఎమ్మెల్యేల అరాచకాలకు అడ్డేదీ?

కూటమి ఎమ్మెల్యేల అరాచకాలు కోకొల్లలు

2024 జూన్ నుంచి కూటమి ఎమ్మెల్యేలు, మంత్రులు, వారి అనుచరుల అరాచకాలు, వారిపై వచ్చిన ఆరోపణలు ఇవీ..

మహిళలపై దాడులు.. లైంగిక వేధింపులు

- **దగ్గుపాటి ప్రసాద్:** అనంతపురంలో 10 సెంట్ల స్థలం కొనుగోలుకు సంబంధించి రూ.60 లక్షలు చెల్లించకుండా వేధిస్తున్నారని ఎమ్మెల్యేపై మహిళ ఫిర్యాదు. వాట్సాప్ కాల్స్, అనుచరుల బెదిరింపుల ఆరోపణలు.
- **కోనేటి ఆదిమూలం:** సత్యవేడు ఎమ్మెల్యేపై మహిళా నేత లైంగిక వేధింపుల ఆరోపణలు. వీడియోల వివాదం రాజకీయంగా కలకలం.
- **అరవ శ్రీధర్:** రైల్వేకోడూరు జనసేన ఎమ్మెల్యేపై లైంగిక వేధింపులు, బెదిరింపులు, బలవంతపు అబార్షన్ల ఆరోపణలు. బాధితురాలిపైనే కేసు పెట్టారు.
- **కిరణ్ రాయల్:** తిరుపతి జనసేన నేతకు రూ.1.20 కోట్లు, 25 సవర్ల బంగారం ఇచ్చానని మహిళ ఆరోపణ. డబ్బులు తిరిగి అడిగితే బెదిరించారంటూ వీడియో విడుదల.
- **కూన రవికుమార్:** ఆమదాలవలస ఎమ్మెల్యే వేధింపులు తాళలేక దళిత కేజీబీవీ ప్రిన్సిపాల్ సౌమ్య ఆత్మహత్యాయత్నం.
- **గుమ్మడి సంధ్యారాణి పీఏ:** ఉద్యోగం ఇప్పిస్తానని రూ.15 లక్షలు వసూలు చేసి లైంగికంగా వేధించారని మహిళా ఉద్యోగి ఫిర్యాదు. అనంతరం బాధితురాలిపైనే కేసు పెట్టారు.
- **మహ్మద్ నజీర్:** గుంటూరు తూర్పు ఎమ్మెల్యేపై మహిళలతో అసభ్య వీడియో కాల్స్ చేశారు.
- **బీఆర్ నాయుడు:** టీటీడీ చైర్మన్‌కు సంబంధించినవిగా ప్రచారమైన మహిళతో సన్నిహిత వీడియోలు వివాదాస్పదం. మహిళను వేధించాడు.
- **వాసంశెట్టి సుభాష్:** సంక్రాంతి వేడుకల్లో మంత్రి చేసిన నృత్యాలపై అభ్యంతరాలు, విమర్శలు.


మహిళతో వీడియో కాల్ మాట్లాడుతున్న గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నజీర్ (ఫైల్)


ఎమ్మెల్యే కూన రవి వేధింపులు తాళలేక ఆత్మహత్యాయత్నం చేసిన రేజేటి సౌమ్య (ఫైల్)


తిరుపతిలో కిరణ్ రాయల్ ఆగడాలను వివరిస్తున్న బాధిత మహిళ (ఫైల్)


నగ్నంగా మహిళకు వీడియోకాల్ చేసిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్


అసభ్య నృత్యాలు చేస్తున్న మంత్రి సుభాష్ (ఫైల్)


మహిళతో అసభ్యంగా ప్రవర్తిస్తున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం (ఫైల్)



దాడులు.. దౌర్జన్యాలు.. బెదిరింపులు






ఎస్పీ కార్యాలయం వద్ద ఐజీ త్రిపాఠి, ఎస్పీ కృష్ణారావు, పోలీసు అధికారులు




కియా అనుబంధ పరిశ్రమ 'సంఘ మైటెక్' వద్ద దౌర్జన్యం చేస్తున్న మంత్రి సవిత అనుచరులు


దీపీవోను బూతులు తిడుతున్న జేసీ ప్రభాకర్‌రెడ్డి

- **చింతమనేని ప్రభాకర్:** సొంత పార్టీ నేత ఈడుపుగంటి శ్రీనివాస్ ఇంటిపై దాడికి యత్నం. మట్టి, మద్యం దందాలు.
- **చదలవాడ అరవిందబాబు:** నరసరావుపేట ఎమ్మెల్యే ఇంట్లోనే టీడీపీ కార్యకర్తపై మారణాయుధాలతో దాడి జరిగిందని ఫిర్యాదు.
- **భూమా అఖిలప్రియ:** ఆళ్లగడ్డలో వైయస్సార్‌సీపీ కార్యకర్తను జీపుతో ఢీకొట్టి, ఎమ్మెల్యే ఇంటికి తీసుకెళ్లి దాడి చేశారన్న ఆరోపణలు.
- **జేసీ అస్మిత్ రెడ్డి:** తాడిపత్రిలో పోలీసు అధికారితో బలవంతంగా క్షమాపణ చెప్పించారన్న విమర్శలు. ప్రత్యర్థులపై దాడులు.
- **పంతం నానాజీ:** కాకినాడ రంగరాయ వైద్య కళాశాల ప్రొఫెసర్‌పై దాడి చేశారు.
- **కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి:** డోన్ నియోజకవర్గంలో యువకులను కట్టెతో కొట్టి కాళ్లు మొక్కించుకున్నారన్న ఆరోపణలు.
- **కొలికపూడి శ్రీనివాసరావు:** తిరువూరులో మహిళలు, పాత్రికేయులు, స్థానిక ప్రజాప్రతినిధులపై దూషణలు, బెదిరింపుల వివాదాలు.
- **సుందరపు విజయ్‌కుమార్:** అనకాపల్లి జిల్లాలో సాక్షి విలేకరిపై దాడి చేశారు.
- **సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి:** కృష్ణపట్నం పోర్టు భద్రతా సిబ్బందిపై దౌర్జన్యానికి పాల్పడ్డారు.

భూదందాలు.. కమీషన్లు.. వసూళ్లు

- **పులివర్తి నాని:** చంద్రగిరిలో అనుచరుల దాడుల ఆరోపణలు. రూ.100 కోట్ల భూవివాదంలో మంత్రి అనగాని సత్యప్రసాద్‌తో పాటు పేరు ప్రస్తావన.
- **బొజ్జల సుధీర్ రెడ్డి:** నెలకు రూ.కోటి ఇవ్వాలని బెదిరిస్తున్నారంటూ స్క్రాప్ వ్యాపారి ఫిర్యాదు.
- **నడుకుదిటి ఈశ్వరరావు:** యూబీ బీరు కంపెనీ నుంచి నెలవారీ వసూళ్లు డిమాండ్ చేశారు.
- **యరపతినేని శ్రీనివాసరావు:** సిమెంట్ కంపెనీల నుంచి కమీషన్లు డిమాండ్ చేసి కార్యకలాపాలను అడ్డుకున్నారు.
- **ఇంటూరి నాగేశ్వరరావు:** రామాయపట్నం పోర్టు కాంట్రాక్టుల్లో వాటా కోసం ఒత్తిడి తెచ్చారు.
- **ఆదినారాయణ రెడ్డి:** గండికోట అదానీ హైడ్రో ప్రాజెక్టు వద్ద కాంట్రాక్టుల వివాదం, అనుచరుల విధ్వంసం.
- **మాధవి భర్త:** పుట్టినరోజు కానుకగా పాలం రాసివ్వాలని ఒత్తిడి చేశారంటూ రైతు కోర్టును ఆశ్రయించిన వ్యవహారం.
- **షాజహాన్ బాషా:** నెలకు రూ.30 లక్షలు ఇవ్వాలంటూ ఒత్తిడి చేస్తున్నారని మదనపల్లె ఎమ్మెల్యేపై తహసీల్దార్ ఫిర్యాదు.


అటవీ శాఖ సిబ్బందిపై దాడి చేస్తున్న టీడీపీ ఎమ్మెల్యే బుద్దా


అటవీశాఖ సిబ్బందిని దూషిస్తున్న టీడీపీ ఎమ్మెల్యే బుద్దా రాజశేఖర్‌రెడ్డి


ఇటీవల టీడీపీ నేతల రాళ్ల దాడిలో దగిలిన సిమెంట్ ఫ్యాక్టరీ లారీ అద్దాలు (ఇన్‌సెట్లో) యరపతినేని


తిరుపతి రూరల్ మండలం కరిలాం పరిధిలో ఆక్రమణకు గురైన పవర్‌గ్రిడ్ మాజీ చెందిన భూమి


చైఎస్సార్ జిల్లా చిలమకూరు వద్ద అల్ట్రాటెక్ సిమెంట్ పరిశ్రమ ★ చిలమకూరులో అల్ట్రాటెక్ సిమెంట్ పరిశ్రమలో తీవ్రర్ రాకపోకలకు అడ్డుగా నిలిపిన మినీ బస్సు.. వచ్చనే ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి అనుచరులు కూర్చున్న ఇన్నోవా

అరాచకాలకు అడ్డుకట్ట వేసేదెప్పుడు ?

అధికారం అందతో సెటిల్మెంట్లు.. భూదందాలు.. బెదిరింపులు.. దాడులు.. మహిళలపై వేధింపుల ఆరోపణలు.. ఇలా వరుస వివాదాల్లో కూటమి ప్రజాప్రతినిధుల పేర్లు వినిపిస్తున్నా చంద్రబాబు ప్రభుత్వం ఏం చేస్తోందన్న ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పాలకులపైనే ఆరోపణలు వస్తుంటే సామాన్యులకు దిక్కెవరు? తప్పు చేసినవారిపై చర్యలు తీసుకోకుండా పార్టీ విచారణలు, హెచ్చరికలు, ఉత్తుత్తి సీరియస్ లతో సరిపెడితే ప్రజలకు ఏం సందేశం ఇస్తున్నట్టు? చట్టం సామాన్యులకేనా.. అధికార పార్టీ నేతలకు వర్తించదా? అధికారం శాశ్వతం కాదు.. ప్రజల సహనానికీ హద్దుంటుంది. ఆరోపణలపై నిష్పాక్షిక విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోకపోతే ప్రజాక్షేత్రంలో సమాధానం చెప్పకోక తప్పదని వైయస్సార్ సీపీ హెచ్చరించింది.

లీగల్ సెల్ రక్షణ కవచంలా నిలవాలి

- స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులకు అండ
- జిల్లా, నియోజకవర్గ స్థాయిలో టాస్క్‌ఫోర్స్‌లు, వార్‌రూమ్‌లు ఏర్పాటు చేయాలి
- నామినేషన్ నుంచి కౌంటింగ్ వరకు ప్రతి దశలో సపోర్ట్ అందాలి
- వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి



తాడేపల్లి : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు లీగల్ సెల్ రక్షణ కవచంలా, అవసరమైనప్పుడు న్యాయపరమైన ఆయుధంలా నిలవాలని వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన పార్టీ లీగల్ సెల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికలు అత్యంత కీలకమైన దశలోకి వెళ్తున్నాయని, పార్టీ లీగల్ సెల్ ఇక సాధారణ అనుబంధ విభాగంగా కాకుండా ఎన్నికల ప్రక్రియ మొత్తాన్ని న్యాయపరంగా పర్యవేక్షించే వ్యవస్థగా పనిచేయాలన్నారు. రాష్ట్రంలో చట్టాలు, నిబంధనలు, ఎన్నికల వ్యవస్థలు ఉన్నప్పటికీ అవి సక్రమంగా అమలవడం లేదని ఆయన అన్నారు. 2024 ఎన్నికల తర్వాత వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై తప్పుడు కేసులు, దాడులు, వేధింపులు జరిగాయని, అలాంటి పరిస్థితుల్లో లీగల్ సెల్ కార్యకర్తలకు అండగా నిలిచిందని అభినందించారు.

ఎస్ఐఆర్ పూర్తయ్యేలోపే ఎన్నికలకు ఎందుకు తొందర?

ఎస్ఐఆర్ ప్రక్రియలో పెద్ద సంఖ్యలో చనిపోయినవారి, డూప్లికేట్, అనర్హ ఓట్లు తొలగిస్తున్న పరిస్థితుల్లో, కొత్త ఓటర్ల జాబితా అందుబాటులోకి రాకముందే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లేందుకు ప్రభుత్వం తొందరపడుతోందని సజ్జల అన్నారు. ఎస్ఐఆర్ ఫైనల్ జాబితా త్వరలోనే రావాల్సి ఉన్నప్పుడు, దానికి ముందే నోటిఫికేషన్ ఇవ్వాలనే ప్రయత్నం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన అభిప్రాయపడ్డారు. కొత్తగా ఓటు హక్కు పొందినవారిని జాబితాలో చేర్చకుండా ఎన్నికలు నిర్వహిస్తే వారి రాజ్యాంగబద్ధ హక్కు దెబ్బతింటుందని అన్నారు.

బీసీ రిజర్వేషన్లపై స్పష్టత ఇవ్వాలి

బీసీ రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిషన్ నివేదికను ప్రజలకు అందుబాటులో పెట్టకుండా శాతం నిర్ణయించడం ఏ ప్రాతిపదికన జరిగిందో వెల్లడించాలని సజ్జల డిమాండ్ చేశారు. కమిషన్ నివేదికను పబ్లిక్ డొమైన్‌లో పెట్టి, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు ఆధారాలు వెల్లడించాలన్నారు.

నామినేషన్ దశ నుంచే అప్రమత్తంగా ఉండాలి

స్థానిక సంస్థల ఎన్నికల్లో అసలు పోరాటం నామినేషన్ దశ నుంచే ప్రారంభమవుతుందని సజ్జల అన్నారు. కుల ధ్రువీకరణ పత్రాలు, ఎన్ఓసీలు, ఇతర అవసరమైన సర్టిఫికెట్లు ఇవ్వకుండా అభ్యర్థులకు ఇబ్బందులు సృష్టించే అవకాశం ఉందని, అందువల్ల ముందుగానే అన్ని డాక్యుమెంట్లు సిద్ధం చేయించాలని సూచించారు. రిజర్వేషన్లు ప్రకటించిన తర్వాత నామినేషన్లకు చాలా తక్కువ సమయం ఉండే అవకాశం ఉన్నందున, అభ్యర్థులు, ప్రత్యామ్నాయ అభ్యర్థులు, అవసరమైన లీగల్ టీమ్‌లను ఇప్పటి నుంచే సిద్ధం చేయాలని చెప్పారు.

గ్రామం నుంచి రాష్ట్ర స్థాయి వరకు లీగల్ నెట్‌వర్క్

ప్రతి గ్రామం, మండలం, నియోజకవర్గం, జిల్లా స్థాయిలో అందుబాటులో ఉండే న్యాయవాదులను మ్యాపింగ్ చేసి, వారి కాంటాక్ట్ వివరాలను కంప్యూటరైజ్ చేయాలని సజ్జల సూచించారు. గ్రామ స్థాయి అభ్యర్థికి కూడా తనకు అవసరమైనప్పుడు ఏ న్యాయవాదిని సంప్రదించాలో ముందుగానే తెలిసేలా వ్యవస్థ ఉండాలన్నారు. జిల్లా స్థాయిలో లీగల్ వార్‌రూమ్, నియోజకవర్గ స్థాయిలో టాస్క్‌ఫోర్స్ టీమ్‌లు, రాష్ట్ర కేంద్ర కార్యాలయంలో ప్రత్యేక సమన్వయ వ్యవస్థ ఏర్పాటు చేయాలని సూచించారు. ఎక్కడైనా సమస్య తలెత్తితే వెంటనే జిల్లా నుంచి రాష్ట్ర కార్యాలయానికి సమాచారం చేరి, అవసరమైతే స్టేట్ ఎలక్షన్ కమిషన్ లేదా కోర్టులను ఆశ్రయించేలా వ్యవస్థ పనిచేయాలని చెప్పారు. సెన్సిటివ్ ప్రాంతాలు, నామినేషన్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లను ముందుగానే గుర్తించి, అక్కడి పరిస్థితులపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు.

ప్రతి అక్రమాన్ని రికార్డు చేయాలి

ఎన్నికల సమయంలో అధికారులు, పోలీసులు లేదా ఇతరులు చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తే వాటిని ఆధారాలతో నమోదు చేయాలని సజ్జల చెప్పారు. ప్రతి ఫిర్యాదు, ప్రతి ఘటన, ప్రతి అధికారిపై వచ్చిన ఆరోపణను డిజిటల్‌గా రికార్డు చేసి, అవసరమైతే లీగల్ చర్యలకు ఉపయోగించాలన్నారు. ఫీల్డ్ స్థాయి నుంచి వచ్చే సమాచారాన్ని మీడియా, సోషల్ మీడియా, లీగల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా ప్రజల ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్ నుంచి కౌంటింగ్ వరకు ప్రతి దశలో పార్టీ అభ్యర్థులకు పూర్తి న్యాయపరమైన రక్షణ కల్పించేందుకు లీగల్ సెల్ రాష్ట్రవ్యాప్తంగా సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశంలో వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శులు పొన్నవోలు సుధాకర్ రెడ్డి, లేళ్ల అప్పిరెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, పూడి శ్రీహరి, లీగల్ సెల్ స్టేట్ ప్రెసిడెంట్ మలసాని మనోహర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా అధ్యక్షులు, అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు పాల్గొన్నారు.

పార్టీ కార్యకర్తలకు లీగల్ సెల్ అండగా నిలిచింది: పొన్నవోలు



వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి పొన్నవోలు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, గత రెండున్నరేళ్లుగా పార్టీ కార్యకర్తలు ఎదుర్కొన్న కేసులు, అరెస్టులు, వేధింపుల సమయంలో లీగల్ సెల్ వారికి భరోసాగా నిలిచిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో పోలీసులు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారన్న ఆయన, పార్టీ కార్యకర్తలపై కేసులు పెట్టిన సందర్భాల్లో లీగల్ సెల్ వీధుల్లోనూ, కోర్టుల్లోనూ పోరాడిందన్నారు. పార్టీ కోసం కష్టకాలంలో పనిచేస్తున్న ప్రతి న్యాయవాదిని భవిష్యత్తులో పార్టీ గుర్తిస్తుందని, వారికి తగిన గౌరవం లభించేలా చూడాలని కోరారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థులకు న్యాయవాదులు వెన్నుముకగా నిలవాలి: చెవిరెడ్డి



వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి లీగల్ సెల్ కీలక పాత్ర పోషించాల్సి ఉందన్నారు. కొత్తగా పోటీ చేసే అభ్యర్థులకు ఎన్నికల నిబంధనలు, నామినేషన్ ప్రక్రియపై పూర్తి అవగాహన ఉండకపోవచ్చని, అందువల్ల న్యాయవాదులు వారికి ప్రతి దశలో మార్గనిర్దేశం చేయాలని సూచించారు. నామినేషన్ పత్రాలు నింపడం నుంచి దాఖలు చేయడం వరకు, కుల ధ్రువీకరణ పత్రాలు, నో డ్యూస్ సర్టిఫికెట్లు, ఇతర అవసరమైన పత్రాలు పొందడం వరకు లీగల్ సెల్ పూర్తి బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఏ అభ్యర్థి నామినేషన్ కూడా సాంకేతిక కారణాలతో తిరస్కరణకు గురికాకుండా ముందుగానే జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. నామినేషన్‌కు సమర్పించిన పత్రాలన్నింటినీ స్కాన్ చేసి సంబంధిత రిటర్నింగ్ అధికారులకు డిజిటల్ రూపంలో కూడా పంపితే, తర్వాత పత్రాలు లేవని చెప్పి తిరస్కరించే పరిస్థితుల్లో ఆధారంగా ఉపయోగపడుతుందని సూచించారు. నామినేషన్ తిరస్కరణ జరిగితే వెంటనే న్యాయపరంగా స్పందించి అవసరమైతే కోర్టును ఆశ్రయించాలని చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో న్యాయ సలహా కేంద్రాలు ఏర్పాటు చేసి, ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలను ఎప్పటికప్పుడు ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. పార్టీ అభ్యర్థులకు కేసులు, అరెస్టులతో భయపెట్టే ప్రయత్నాలు జరిగినా వారికి ధైర్యం చెప్పి, చట్టపరమైన రక్షణ కల్పించాల్సిన బాధ్యత లీగల్ సెల్‌పై ఉందన్నారు. తాను కూడా అనేక కేసులు, జైలు జీవితం ఎదుర్కొన్న అనుభవాన్ని ప్రస్తావిస్తూ, కష్టాలను భయపడకుండా గట్టిగా నిలబడటం ద్వారానే రాజకీయంగా ఎదగగలమని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచే నాయకులే భవిష్యత్తులో మరింత ఉన్నత బాధ్యతలకు ఎదగగలరని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో లీగల్ సెల్ ప్రధాన పాత్ర పోషించాలి అని చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పిలుపునిచ్చారు.

ప్రజాస్వామ్య, రాజ్యాంగ హక్కుల పరిరక్షణే ప్రధాన లక్ష్యం : మనోహర్ రెడ్డి



లీగల్ సెల్ స్టేట్ ప్రెసిడెంట్ మలసాని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ సమావేశం సాధారణ పార్టీ సమావేశం కాదని, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ హక్కులను పరిరక్షించే బాధ్యతతో ఏర్పాటు చేసిన సమావేశం అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్ల దాఖలు, స్క్రూటినీ, పోలీస్ స్టేషన్లలో ఎదురయ్యే సమస్యలు, రౌడీ షీట్లు, బైండ్ ఓవర్ కేసులు తదితర అంశాల్లో న్యాయవాదులు చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. నియోజకవర్గ కమిటీలను వెంటనే పూర్తి చేసి, జిల్లా, నియోజకవర్గ స్థాయిలో టాస్క్‌ఫోర్స్‌లను ఏర్పాటు చేయాలని చెప్పారు. అవసరమైన న్యాయసహాయం 24 గంటలు అందుబాటులో ఉండేలా వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. లీగల్ సెల్‌లో నిజాయితీగా, కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన వారిని ప్రోత్సహించాలని, అవకాశవాదులను దూరంగా ఉంచాలని అన్నారు.

అనంతపురంలో రెండున్నరేళ్లుగా దోపిడీ రాజ్యం

- చంద్రబాబు ఆశీస్సులతోనే ఎమ్మెల్యే అరాచకాలు
- అనంత వెంకటరామిరెడ్డి



అనంతపురం: ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశీస్సులతోనే అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఆయన అనుచరులు అరాచకాలకు పాల్పడుతున్నారని వైయస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, అనంతపురం అర్బన్ నియోజకవర్గ సమన్వయకర్త అనంత వెంకటరామిరెడ్డి ఆరోపించారు. నగరంలో రెండున్నరేళ్లుగా దోపిడీ పాలన కొనసాగుతోందని, సొంతంగా ఇల్లు నిర్మించుకోవాలన్నా కూటమి నాయకులకు లంచాలు ఇవ్వాల్సిన పరిస్థితి నెలకొందని విమర్శించారు. రుద్రంపేటలో నిర్వహించిన కార్యక్రమంలో వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలకు ఐడీ కార్డులు పంపిణీచేసిన అనంతరం ఆయన మాట్లాడారు. మంత్రి బంధువు ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోకపోవడం పరిస్థితికి నిదర్శనమని అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. జిల్లాలో మట్టి, ఇసుక దందాలు జరుగుతున్నాయని ఆరోపించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీశ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. గత వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలో కోవిడ్ వంటి విపత్కర పరిస్థితుల్లోనూ సంక్షేమ పథకాలు అమలు చేశామని, రుద్రంపేట పంచాయతీలో అనేక అభివృద్ధి పనులు చేపట్టినా వాటిని ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్లలేకపోయామని పేర్కొన్నారు. ప్రస్తుతం చిన్న పనులకు సైతం ప్రచార ఆర్భాటాలు చేస్తున్నారని విమర్శించారు.

కార్యకర్తల గౌరవం, భద్రతకు ప్రాధాన్యం

పార్టీకార్యకర్తలకు గౌరవం పెరిగేలా ఐడీ కార్డులు అందిస్తున్నామని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ప్రమాదవశాత్తు కార్యకర్త ఎవరైనా మరణిస్తే వారి కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించారు.

వైయస్ఆర్‌సీపీలోకి 100 కుటుంబాలు

- టీడీపీ సీనియర్ నాయకుడు షేక్ మక్బూల్ అలీ ఆధ్వర్యంలో చేరిక



ఏలూరు: ఏలూరు జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీడీపీకి చెందిన సీనియర్ నాయకుడు షేక్ మక్బూల్ అలీతో పాటు 100 మైనారిటీ కుటుంబాలు వైయస్ఆర్‌సీపీలో చేరాయి. 46వ డివిజన్ మాజీ కార్పొరేటర్ రియాజ్ ఖాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ చేరికల కార్యక్రమంలో ఏలూరు జిల్లా వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు, కైకలూరు మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎస్ఆర్), ఏలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి మామిళ్లపల్లి జయప్రకాష్ (జేపీ) సమక్షంలో వారు పార్టీ కండువాలు కప్పుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పరామర్శ

నాగూరులో బాధిత కుటుంబానికి ఓదార్పు.. కష్టకాలంలో అండగా ఉంటామని భరోసా



వైఎస్సార్ జిల్లా: వైఎస్సార్ జిల్లా నాగూరు గ్రామానికి చెందిన ఇంజనీరింగ్ విద్యార్థి నాగేల్ల రాంప్రసాద్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పరామర్శించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేసి, వారికి ధైర్యం చెప్పారు. అప్పుడిని కోల్పోయిన కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. వేంపల్లి, చక్రాయపేట మండలాల్లో పర్యటించిన ఎంపీ అవినాష్ రెడ్డి, బాధిత కుటుంబాలను పరామర్శించి వారి పరిస్థితులను తెలుసుకున్నారు. కష్టకాలంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు.

అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి సాయం

- కొండుప్రోలులో కాలిపోయిన ఇంటిని పరిశీలించి బాధితులకు వడ్డి రఘురాం భరోసా



తాడేపల్లిగూడెం: తాడేపల్లిగూడెం రూరల్ మండలం కొండుప్రోలు గ్రామంలో అగ్నిప్రమాదానికి గురైన కొండేపూరి సుశీల కుటుంబాన్ని వైయస్ఆర్‌సీపీ తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇన్‌చార్జి వడ్డి రఘురామ్ నాయుడు పరామర్శించారు. ప్రమాదంలో కాలిపోయిన ఇంటిని పరిశీలించి, బాధిత కుటుంబానికి రూ.1 లక్ష ఆర్థిక సాయం అందించారు. అగ్నిప్రమాదం వల్ల జరిగిన నష్టాన్ని బాధిత కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. కష్టకాలంలో ఆందోళన చెందవద్దని, ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు.

చేతనైతే పేర్ని కిట్టుపై గెలిచి చూపించు!

- మంత్రి కొల్లు రవీంద్రకు పేర్ని నాని సవాల్

కృష్ణా జిల్లా: మంత్రి కొల్లు రవీంద్ర తన కుటుంబంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మాజీ మంత్రి పేర్ని నాని మండిపడ్డారు. తన కుమారుడు పేర్ని కిట్టును గంజాయి బ్యాచ్‌తో సంబంధం ఉన్న వ్యక్తిగా పదేపదే చిత్రీకరించడం మానుకోవాలని హెచ్చరించారు. తన కుమారుడిపై చేస్తున్న ఆరోపణలకు ఆధారాలు ఉంటే నిరూపించాలని, లేనిపక్షంలో పరువునష్టం దావాను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని సవాల్ విసిరారు. తన కుమారుడి కోసం పార్టీలో ఇతరులను తొక్కేస్తున్నానంటూ ప్రచారం చేయడం సరికాదని పేర్ని నాని అన్నారు. నడికుదిటి నరసింహారావుకు అల్లుడు కాకపోతే కొల్లు రవీంద్రకు ఉన్న రాజకీయ అర్హత ఏమిటని ప్రశ్నించారు. ఒకసారి ఎన్నికల్లో ఓడిపోయినంత మాత్రాన తన కుమారుడికి రాజకీయ సామర్థ్యం లేదని భావించడం సరికాదని పేర్కొన్నారు. తండ్రీకొడుకులిద్దరినీ జైలులో పెడతానంటూ పలుమార్లు మాట్లాడారని, దొంగ పట్టాలు ఇచ్చానంటూ తనపై తప్పుడు ప్రచారం చేశారని ఆరోపించారు. నిజంగా తాను అక్రమాలకు పాల్పడితే ఇప్పటివరకు ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. తన కుమారుడిపై గంజాయి ఆరోపణలు చేస్తున్న కొల్లు



రవీంద్రకు, ఆయన పోలీసులకు నిజాలు బయటపెట్టే ధైర్యం లేదా అని పేర్ని నాని నిలదీశారు. గంజాయి, బెల్టు షాపులు, లైసెన్స్ లేని మద్యం విక్రయాలకు పాల్పడేవారు మంత్రి చుట్టూనే ఉన్నారని ఆరోపించారు. తప్పుడు వ్యాఖ్యలు చేయడం మానుకుని, నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని హెచ్చరించారు. తన కుమారుడిపై చేస్తున్న తప్పుడు ప్రచారానికి కొల్లు రవీంద్ర క్షమాపణ చెప్పాల్సిన రోజు వస్తుందని పేర్కొంటూ, చేతనైతే వచ్చే ఎన్నికల్లో పేర్ని కిట్టుపై గెలిచి చూపించాలని సవాల్ విసిరారు.

'స్థానిక' ఎన్నికలకు వైఎస్సార్‌సీపీ మైనారిటీల సన్నద్ధం

- కడపలో మైనారిటీ విభాగం విస్తృత స్థాయి సమావేశం.
- ఎన్నికల కార్యాచరణపై దిశానిర్దేశం

కడప: కడపలో మాజీ ఉప ముఖ్యమంత్రి ఎస్. బి. అంజాద్ బాషా ఆధ్వర్యంలో వైయస్ఆర్‌సీపీ మైనారిటీ విభాగం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, రాష్ట్ర మైనారిటీ విభాగం అధ్యక్షుడు ఖాదర్ బాషా హాజరయ్యారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ శ్రేణులంతా ఐక్యంగా పనిచేస్తూ ప్రతి డివిజన్‌లో పార్టీని బలోపేతం చేయాలని నాయకులు సూచించారు. మైనారిటీ ప్రజల సమస్యలను తెలుసుకుని వారికి అండగా నిలవాలని, వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలో అమలైన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వ పాలనలోని వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ఎన్నికల కార్యాచరణను ముందుకు తీసుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు.

జైలు నుంచి ఎమ్మెల్యే విరుపాక్షి విడుదల

- హైకోర్టు బెయిల్‌తో ఊరట..
- తనపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారన్న విరుపాక్షి

కర్నూలు: ఆలూరు వైయస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే విరుపాక్షి హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో శనివారం కర్నూలు జిల్లా జైలు నుంచి విడుదలయ్యారు. ఆయనతో పాటు తమ్ముడు శ్రీరాములు, కుమారుడు చంద్రశేఖర్, మరో 25 మంది విడుదలయ్యారు. వైయస్ఆర్‌సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎన్‌వీ మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి తదితర నాయకులు జైలు వద్దకు చేరుకుని విరుపాక్షికి స్వాగతం పలికారు.

అక్రమ కేసులతో నిర్బంధించారన్న విరుపాక్షి

విడుదల అనంతరం ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ, తనను 69 రోజుల పాటు జైలులో నిర్బంధించారని, తనపై కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే కేసులు పెట్టారని ఆరోపించారు. ఆగస్టు 1న చిప్పగిరి పోలీస్‌స్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, హత్యాయత్నం తదితర అభియోగాలతో కేసులు నమోదయ్యాయని పేర్కొన్నారు. నేను కష్టకాలంలో ఉన్నప్పుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాకు, నా కుటుంబానికి అండగా నిలిచారు. నా కుటుంబానికి, పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలకు ధైర్యం చెప్పారు. కార్యకర్తను పరామర్శించడానికి వెళ్లిన నాపై కేసులు పెట్టి జైలుకు పంపించారు అని విరుపాక్షి అన్నారు. వాల్మీకులను ఎస్సీ జాబితాలో చేర్చుతామని హామీ ఇచ్చి, వారిని ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుంటున్నారని విరుపాక్షి విమర్శించారు. వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలో



వాల్మీకులకు ఎమ్మెల్యేలు, ఎంపీలుగా అవకాశాలు కల్పించామని పేర్కొన్నారు.

పోలీసులపై న్యాయపోరాటం చేస్తాం

తనపై సమోదైన కేసుల వెనుక చంద్రబాబు, నారా లోకేశ్, ఆలూరు టీడీపీ ఇన్‌ఛార్జి వైకుంఠ జ్యోతి తదితరుల పాత్ర ఉందని విరుపాక్షి ఆరోపించారు. రాజకీయ ఒత్తిళ్లతో కేసులు నమోదు చేసిన పోలీసులపై న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

Social Buzz







